# బీఆర్ఎస్ ను వదిలే ప్రసక్తే లేదు

- కేసీఆర్ నాయకత్వంలోనే పని చేస్తానన్న వివేకానంద
- కడియం శ్రీహరిపై అనర్హత పిటిషన్ వేసింది తానేనని వ్యాఖ్య
- హైడ్రా పేరుతో రేవంత్ ప్రభుత్వం కొత్త డ్రామా మొదలు పెట్టిందని విమర్శ

-2 లో




# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 16 జూలై 2024 | పేజీలు 8


# కబ్జాదారులకు యమపాశం... "హైడ్రా"...!

హైదరాబాద్ జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ చెరువు..



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనతో ప్రత్యేక కమిటీకి శ్రీకారం..
- హైదరాబాద్ మహానగరంలో "హైడ్రా" కమిటీ విజృంభణ..
- "హైడ్రా కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎ.వి రంగనాథ్‌ను నియమించిన ప్రభుత్వం..
- జీహెచ్ఎంసితో పాటు రింగ్‌రోడ్డు వరకు 2 వేల కి.మీ. రేడియస్‌లో "హైడ్రా" చర్యలకు సిద్ధం..
- చెరువులు, కుంటలు,నాలాలు,పార్కు స్థలాలు, వక్ఫ్ బోర్డు, దేవాదాయ, ఇనాం భూములకు విముక్తి..
- భూ కబ్జా దారులకు దడ పుట్టిస్తున్న "హైడ్రా" కమిటీ..
- ప్రత్యేక కమిటీ "హైడ్రా" గుర్తించబడిన పాత కబ్జాలకు సైతం ప్రభుత్వం డబ్బు వసూళ్ళు..
- శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డుల ఆధారంగా కబ్జాలు కనుగొనే టెక్నాలజీ..

## చెరువులు ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా..! రంగంలోకి "హైడ్రా"కమిటీ..!



-2లో


మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,

పెన్ పవర్, జూలై 15:

ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, కట్టుకాలువలు, నాలాలు,పార్కుస్థలాల పరిరక్షణకై తెలంగాణ సర్కార్ ప్రత్యేకంగా "హైడ్రా" కమిటీని నియమించింది.. ఈ కమిటీ ప్రత్యేక అధికారాలు కలిగి నియమింపబడినట్లు స్పష్టమవుతుంది.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనతో.. సర్కారు భూముల కాపాడేందుకు హైడ్రాను హైదరాబాద్ మహానగరంతో పాటు రింగ్‌రోడ్డు వరకు 2 వేల కిలోమీటర్ల మేరకు హైడ్రా విస్తరించనున్నట్లు సంబంధిత విభాగం వెల్లడి.. "హైడ్రా" కమిటీకి కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎ.వి రంగనాథ్‌ను నియంచింది.. కబ్జాలపై చర్యలు చేపట్టే క్రమంలో..! "హైడ్రా" కమిటీ సిఫార్సులకు ప్రాధాన్యత కల్పిస్తారా..? లేక కఠినంగా వ్యవహరిస్తూ ఆక్రమణలను కాపాడుతారా..? వేచిచూడాల్సిందే..!!

# చెరువులు,ప్రభుత్వ భూములు..!

# ఆక్రమణపై చర్యలకు ఫిర్యాదు..!

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు..

### బీజేపీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసి సర్కిల్-25, సర్కిల్-26 ప్రజావాణిలో ఫిర్యాదు..

### నిజాంపేట్ ఎర్రకుంట చెరువులో ఏడాదిగా అక్రమ నిర్మాణాలు..




-3 లో

పట్టాభూమి అనుమతులతో.. ప్రభుత్వ భూమి కబ్జాతో అపార్ట్‌మెంట్..



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ గౌతమ్‌కి బీజేపీ నేతల ఫిర్యాదు..

- పది సంవత్సరాలుగా ఇరిగేషన్ రిటైర్డ్ ఉద్యోగే..! ఇక్కడ ఏఈగా విధుల నిర్వహణ..
- కనుమరుగు అవుతున్న చెరువులు, కట్టుకాలువలు నీటి సంక్షోభానికి చేరువలో హైదరాబాద్..
- ప్రజాఆస్తుల ఆక్రమణపై చర్యలకు ఉదాసీనతతో వ్యవహరిస్తున్న అధికారులు..
- నిజాంపేట్ సర్వే నెంబర్ 283 ప్రైవేటు భూమిలో అనుమతులతో..
- సర్వే నెంబర్ 233/13, ప్రభుత్వ భూమిలో అక్రమంగా అపార్ట్‌మెంట్ నిర్మాణం..

## బ్రాహ్మణ సంక్షేమ నిధులపై..

# 18న చలో ధర్నాచౌక్..!

### గాయత్రి బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు గోగులపాటి గోపాలకృష్ణ పిలుపు..

- ప్రభుత్వం నుండి బ్రాహ్మణపరిషత్‌కు రావలిసిన నిధులు, నియామకాలపై పోరాటం..
- పార్టీలకతీతంగా బ్రాహ్మణ సంఘాల సభ్యులు హక్కుల సాధనకు పాల్గొనాలి..
- సూరారం కాలనిలో వాసుదేవ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణమోహన్..

-4 లో



గోగులపాటి కృష్ణమోహన్.. గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు..

# కబ్జాదారులకు యమపాశం.. "హైడ్రా"..!



కట్టు కాలువలు దారిమళ్ళించి ఇలా అస్తవ్యస్తంగా తయారైన వైనం.



## శాటిలైట్ చాయాచిత్రాలు.. ప్రభుత్వ రికార్డుల ఆధారంగా..!!

"హైడ్రా" కమిషనర్ సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ నియామకంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.. అందుకే వరద విపత్తులకు చెక్ పెట్టేందుకు, చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక దృష్టి సారించారు.. జీహెచ్‌ఎంసీతో పాటు హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల కిలోమీటర్లపరిధిలో హైడ్రా పని చేయాల్సి ఉంటుందని ఉన్నతాధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి పేర్కొన్నారు .. విభజనకు వీలుగా సిటీలో ప్రస్తుత జోన్‌ల ప్రకారమే భౌగోళిక పరిధిని నిర్దేశించాలని సీఎం సూచించించినట్లు తెలుస్తోంది.. ఈ అసెంబ్లీ సమావేశాల్లోగా ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఉన్నాయి.. హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారుల సమన్వయంతో..! ఉమ్మడి సర్వే ఆధారంగా ఆక్రమిత భూముల చిట్టాను వెలికితీయనున్నారు.. ఇందులో భాగంగానే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో హైడ్రా అధికారులు పకడ్బందీ కార్యాచరణ ప్రారంభించారు

## ప్రభుత్వ భూములకు "హైడ్రా"తో విముక్తి..!

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ . జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు, చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్, వక్ఫ్‌బోర్డు, దేవాదాయశాఖ, పార్కులకు కబ్జాదారుల నుండి విముక్తి కల్పించడంలో హైడ్రా ప్రత్యేక పాత్రను పోషిస్తుంది.. గత కొన్నేళ్లుగా చర్యలకు తావులేకుండా వ్యవహరించి,పలుకుబడికే ప్రాధాన్యతలకు ముగింపు పలకడానికి హైడ్రా కఠినంగా వ్యవహరించ బోతుంది.. కబ్జాలపై అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల సిఫార్సులు ఉండకుండా..! ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి "హైడ్రా" కమిటీకి కట్టుదిట్టమైన ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం.. ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో..! రోజురోజుకీ చెరువులు, నాలాలు కబ్జాలకు గురవుతూ కుదించుకు పోతున్నాయి.. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకపై సర్కారు భూములు అన్యాక్రాంతం కాకుండా హైడ్రాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దింపినట్లు స్పష్టమవుతుంది..

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ (హైడ్రా) కబ్జాదారుల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది.. చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమణలో ఉన్న బడా నిర్మా ణ సంస్థలు భయాందోళన చెందుతున్నా యి.. కబ్జాదారులకు "హైడ్రా" యమపాశంలా ఉండబోతోంది..! ఇప్పటి వరకు కబ్జాచేసిన వారిని కూడా లిస్ట్‌ఔట్ చేసి ఊహించని విధంగా..! హైడ్రా కమిటీ రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది.. ఇప్పటికే సంబంధిత అధికారులతో..! హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్ ఐపీఎస్ అంతర్గత సమావేశాలు నిర్వహించి, కార్యాచరణను రూపొందిస్తున్నారు.. మరోవైపు ప్రభుత్వ భూములు, వక్ఫ్‌బోర్డు, ఇనాంభూముల, పాత కబ్జాలపై కూడా చర్యలకు సర్కారు సమాయత్తం..! ఈ హైడ్రా నియామకంతో ప్రభుత్వ ఆదాయం పెంచేందుకు దోహదపడుతుందని భావిస్తున్నారు.. చెరువులు, కుంటలు, గొలుసుకట్టు కాలువలు,నాలాలు, పబ్లిక్ పార్కులు, కబ్జాలపై చర్యలకే ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది..

# బీఆర్ఎస్ ను వదిలే ప్రసక్తే లేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**తాను పార్టీ మారుతున్నట్టుగా జరుగుతున్న ప్రచారాన్ని బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద ఖండించారు. తన మీద నియోజకవర్గ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోనని చెప్పారు. రాష్ట్రంలో ఎవరికీ రాని మెజార్టీ తనకే వచ్చిందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారే ప్రసక్తే లేదని... ఇకపై కూడా కేసీఆర్ నాయకత్వంలోనే పని చేస్తానని చెప్పారు. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ లోకి వెళ్లిన కడియం శ్రీహరిపై అనర్హత పిటిషన్ వేసింది తానేనని గుర్తు చేశారు. పార్టీ మారిన నేతలపై అనర్హత వేటు కచ్చితంగా పడుతుందని చెప్పారు.


హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ (హైడ్రా) పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డ్రామా మొదలు పెట్టిందని వివేకానంద విమర్శించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలను తొలగించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. హైడ్రాతో శివారు మున్సిపాలిటీలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పడిపోయే పరిస్థితులు నెలకొన్నాయని వివేకానంద అన్నారు. ఏడు నెలల కాలంలో కొత్త భవనాలకు అనుమతులు ఇవ్వలేదని... దీంతో, రియలెస్టేట్ కుదేలయిందని విమర్శించారు.

# చెరువులు,ప్రభుత్వ భూములు..! ఆక్రమణపై చర్యలకు ఫిర్యాదు..!




గాజులరామారం సర్కిల్-26 ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు..




కుత్బుల్లాపూర్ సర్కిల్-25 ప్రజావాణిలో బీజేపీ ఫిర్యాదు..

## నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనూ..!


నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వే నెంబరు 134 ఎర్రకుంట చెరువులో గత సంవత్సరం కాలంగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని..! పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు శూన్యం..! చివరికి జాయింట్ సర్వే రిపోర్ట్ కలెక్టర్ చేరినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. ఇదే అదనంగా చెరువులో రెండు రోడ్ల నిర్మాణం జరుగుతున్నా..! రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు నిద్రావస్థలో ఉంటున్నారని, ఎర్రగుంట చెరువులో ఆక్రమణలపై చర్యలు తీసుకోకపోతే..! ఈ శనివారం కాలనీ ప్రజలతో దీక్ష చేయనున్నట్లు హెచ్చరించారు..

సర్వే నెంబర్ 191 , నిజాంపేట్‌లో ఈ టిఆర్ఎస్ కార్పొరేటర్ 59 జీవో కింద ఇచ్చిన భూమి కంటే..! అదనంగా ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టగా..! గతంలో మున్సిపల్ , రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ..! మళ్లీ దాదాపు 500 గజాల పైచిలుకు ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణం చేపట్టారని పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని..! తక్షణమే ప్రభుత్వ భూములు చెరువుల కబ్జాలతో అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు నామ మాత్రమేనని అన్నారు.. ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకొని ప్రజల ఆస్తులు కాపాడాలని జిల్లా కలెక్టర్ గౌతమ్‌కి ఫిర్యాదు చేసినట్లు బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొల్ల కృష్ణ, అరుణ్ రావు, ముఖేష్, కుమార్ గౌడ్, ప్రవీణ్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 15:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం జీహెచ్ ఎంసి సర్కిల్-26, కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25, పరిధిలో చెరువులు, కట్టుకాలువల కబ్జాలు..! నీటిపారుదల శాఖ ఏఈగా పదవీవిరమణ పొందిన వ్యక్తినే..!గత పదేళ్ళుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వర్తించడం వల్లనే..! చెరువులు కబ్జాకు గురవుతున్నాయని..! నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ఎర్రకుంట చెరువులో ఏడాదిగా అక్రమ కట్టడాలు..! నిజాంపేట్ పట్టాభూమిలో తీసుకున్న ఇంటి అనుమతులతో, ప్రభుత్వ భూమిలో యధేచ్ఛగా అక్రమంగా అపార్ట్‌మెంట్ నిర్మాణపై..! బీజేపీ నేత ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు, జీహెచ్ఎంసి ఉప కమిషనర్‌లకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.. ప్రజావాణి ఫిర్యాదు అనంతరం ఆకుల సతీష్ మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్-25, గాజులరామారం సర్కిల్-26 పరిధిలో పది చెరువులు..! లింగం చెరువు, చిన్న బంధం చెరువు, పంతులు చెరువు, మహబూబ్ కుంట, పెద్ద చెరువు, బంధం కుంట, చింతల్ చెరువు, కాలమానకుంట, వర్ల వాణికుంటల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా సంబంధిత అధికారులే సహకరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని.. చెరువుల పరిరక్షణలో ముఖ్యమైన నీటిపారుదల శాఖలో ఏఈ రామారావు పదవీవిరమణ పొంది..! 10 సంవత్సరాలు గడిచినా..! కొత్త ఏఈని నియమించకుండా..! ఔట్ సోర్సింగ్ విధుల పేరిట, రామారావు తోనే ఏఈగా విధులు కొనసాగించడంపై..! తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని బీజేపీ నేతలు ఆరోపించారు.. ఇదంతా చూస్తే చెరువుల కబ్జాకు ప్రోత్సహించడం కోసమేనని స్పష్టమవుతుంది.. ఇప్పటికైనా ఈ పది చెరువుల ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.. నాలాల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు, నాలాల పూడికతీత పనులు చేపట్టాలని, ఎస్ఎన్‌డిపి పనులు పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆఫీస్ ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ గాజులరామారంకి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు బీజేపీ నేత ఆకుల సతీష్ తెలిపారు..




ప్రజావాణి ఫిర్యాదు అనంతరం, బీజేపీ నేతల ప్రెస్‌మీట్..


Akula Satish,
Ex president,BJP
Nizampet Corporation
#9912345194

15.7.2024

TO,
The Deputy Commissioner,
GHMC, Gajularamaram Circle-26
Hyderabad.

Office of the Deputy Commissioner INWARD No. Date: 15/7/24 Gajularamaram Circle-26, GHMC.

Subject: కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గాజుల రామారాం, సూరారం నందు వివిధ చెరువుల్లో ఎఫ్టిఎల్/ బఫర్ జోన్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణం తక్షణమే కూల్చివేయడం కాకుండా, అక్రమణదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, చెరువు నందు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, చెరువుల ఎఫ్ టి ఎల్ నిర్ధారించి రక్షణ చర్యలు చేపట్టాలి& జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ చూస్తున్న ఇరిగేషన్ ఏఈ రామారావు రిటైర్ 10 సంవత్సరాలైనా అదే స్థానంలో ఉండడం వల్ల చెరువులను కాపాడలేకపోతున్నారు.

Respect sir...

మేము మీ దృష్టికి తీసుకువచ్చే విషయమేమనగా ఏమనగా కుత్బుల్లాపూర్ మండల (GHMC) పరిధిలో గాజుల రామారావు సూరారం నందు చెరువు నందు ఎఫ్ టి ఎల్ బఫర్ జాన్ ఆక్రమించుకొని అక్రమాలు పొంది అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కూడా మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు అంతేకాకుండా చెరువులు నందు అక్రమ అనుమతులు అధికారులు ఏ విధంగా ఇస్తున్నారని అదేవిధంగా అనుమతులు లేకుండా నిర్మాణంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సందేహం కలుగుతుంది.

చెరువుల్లో కబ్జాల నివేదిక:

1. లింగం చెరువు(id:2819) సూరారం గ్రామం కుత్బుల్లాపూర్ మండలంలో సర్వేనెంబర్ 96,94 హవే పక్కనే చెరువు id:2819) వివిధ సర్వే నెంబర్లు(97,98,101) నందు కలదు, కానీ మెదక్ వెళ్లే రోడ్డు పక్కనే లింగం చెరువు FTL /బఫోర్జోన్ చుట్టూ మూడు బడా నిర్మాణ సంస్థలు, లింగం చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్లో నిబంధన విరుద్ధంగా ఆక్రమణ, అక్రమ నిర్మాణం జరుగుతున్న ఇరిగేషన్, రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకో పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ విధంగా లింగం చెరువు ఎఫ్ టి ఎల్/బఫర్ జోన్ & నాల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు రావడానికి కారణం హెచ్ఎండిఏ వెబ్సైట్ నందు చెరువులకు సంబంధించిన అన్ని మ్యాప్లో పొందపరచడం జరిగిన కానీ లింగం చెరువు మ్యాప్లు మాత్రం వెబ్సైట్లో పొందపరచకపోవడం వల్ల కబ్జారాయి ఇష్టారాజ్యమైపోయింది, ఈ విధంగా జాతీయ రహదారిని [illegible]

## పట్టాభూమిలో ఇంటి అనుమతులు.. ప్రభుత్వ భూమిలో నిర్మాణం..

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ 283/పి చూపిస్తూ..! నిర్మాణ అనుమతులు పొందిన కబ్జాదారులు..! సర్వేనెంబర్ 233/13 ప్రభుత్వ భూమిలో అక్రమంగా అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారని ఫిర్యాదు చేసినా చర్యల్లేవు.. ప్రభుత్వ భూమిలో నిర్మాణంపై గత మూడు సంవత్సరాలుగా బీజేపీ పోరాటం చేస్తున్నా..! రెవెన్యూ అధికారులు గత నాలుగు నెలలుగా సహకరించి, అక్రమ నిర్మాణంలో శరవేగంగా పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.. సర్వేనెంబర్ 325, నిజాంపేట్‌లో 11 ఎకరాల ప్రభుత్వ స్థలం ఎలాంటి ఎన్ఓసి పొందకుండా.. గతంలో హెచ్ఎండిఏ నుంచి విల్లా ఫ్లాట్ల చేసుకోవడానికి అనుమతిపై ఫిర్యాదు చేశారు.. కోర్టు ఆదేశాలతో నిషేధిత జాబితాలో ఉన్న భూమిని, రెవెన్యూ అధికారులు సహకారంతో..! కోర్టు ఉత్తర్వుల మేరకు 11 ఎకరాల ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజలకు వినియోగించాలని కోరారు..

# బ్రాహ్మణ సంక్షేమ నిధులపై..18న చలో ధర్నాచౌక్..!

## గాయత్రి బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు గోగులపాటి గోపాలకృష్ణ పిలుపు..

- ప్రభుత్వం నుండి బ్రాహ్మణపరిషత్‌కు రావలిసిన నిధులు, నియామకాలపై పోరాటం..
- పార్టీలకతీతంగా బ్రాహ్మణ సంఘాల సభ్యులు హక్కుల సాధనకు పాల్గొనాలి..
- సూరారం కాలనిలో వాసుదేవ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణమోహన్..



గోగులపాటి కృష్ణమోహన్.. గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు..



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూలై 15:** తెలంగాణ ప్రభుత్వం నుండి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రావలిసిన నిధులు..! టిబిఎస్పి ఛైర్మన్ నియమకం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 18న గురువారం ఉదయం పది గంటలకు ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్‌లో పాల్గొనాలని..! గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ఓ ప్రకటనలో పిలుపు నిచ్చారు..ఈ నిరసన కార్యక్రమంలో పార్టీలకతీతంగా అన్ని సంఘాల బ్రాహ్మణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ తెలిపారు.. సూరారం కాలనిలో వాసుదేవ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరైన కృష్ణమోహన్ మాట్లాడుతూ 2007 జనవరి నెలాఖరులో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రారంభించినప్పటి నుండి తెలంగాణలోని బ్రాహ్మణులకు ఎంతోమందికి మేలు చేకూరిందని ఆయన అన్నారు..

## కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణులను విస్మరిస్తోంది..!

ప్రస్తుత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్‌లను నియమించి నిధులు మంజూరు చేశారని.. ప్రతి సామాజిక వర్గాల గురించి ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి..! ఇప్పటివరకు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు కేటాయించకపోగా..! సంక్షేమ పరిషత్‌కు ఛైర్మన్‌ను కూడా నియమించకపోవడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు..

ఇప్పటివరకు బెస్ట్ స్కీమ్ ద్వారా 1879 మంది అర్హులైన అభ్యర్థులకు, 700 మంది ఇంటర్వ్యూలు ముగిసి..! లోన్ కోసం వేచి చూస్తున్న అభ్యర్థులకు కలిపి సుమారు 20 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని..! ఎన్నో ఆశలతో అప్పులు చేసి వివేకానంద స్కీం ద్వారా విదేశీ విద్య అభ్యసించడానికి విదేశాలకు వెళ్లిన 350 మంది విద్యార్థులకు గత పది నెలలుగా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని అన్నారు.. విదేశాలకు వెళ్లి ఇంటర్వ్యూల కోసం దరఖాస్తు చేసుకున్న మరో 350 మంది విద్యార్థులకు ఇప్పటివరకు అతిగతి లేదని, సుమారుగా 30 కోట్ల రూపాయల వరకు వీరికి ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని గోగులపాడు కృష్ణమోహన్ పేర్కొన్నారు.. ప్రభుత్వం వెంటనే 50 కోట్ల రూపాయలు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు విడుదల చేసి లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని మరియు వెంటనే తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ఛైర్మన్‌ను, కార్యవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు.. ఈ నెల 18వ తేదీన ఇందిరాపార్క్ ధర్నా చౌకు వద్ద చేపట్టే నిరసన కార్యక్రమంలో ప్రతి ఒక్క బ్రాహ్మణ బంధువు పాల్గొని బ్రాహ్మణుల హక్కుల పరిరక్షణ కోసం నడుము బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా సింహాచలం శ్రీధరాచార్యులు మాట్లాడుతూ తాను బెస్ట్ స్కీం కింద దరఖాస్తు చేసుకొని సంవత్సరం దాటి పోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం త్వరితగతిన స్పందించి నిధులు మంజూరు చేసి పేద బ్రాహ్మణులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు గురజాడ రంగారావు, సుబ్రహ్మణ్య స్వామి, హరి రాఘవేంద్ర, జనమంచి శశిధర్ శర్మ, రాచపూడి ప్రభాకర్ శర్మ, అచ్యుతుని ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

---

# యు.ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ..! రాష్ట్ర కమిటీ సభ్యునిగా చంద్రకాంత్..!

## హైదరాబాద్ సోమాజిగూడా ప్రెస్‌క్లబ్‌లో 52 మందితో నూతన కార్యవర్గం ఎన్నిక..



చంద్రకాంత్.. యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 15:** హైదరా బాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో యు.ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు.. ఈ సందర్భంగా 52 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర కమిటీ సభ్యుడు చంద్రకాంత్ తెలిపారు.. 18 మంది ఆఫీస్ బేరర్స్ 32 మంది కమిటీ సభ్యులుగా ఈ సమావేశాలలో ఎన్నుకున్నారు. యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా తాటికొండ రవి కార్యదర్శిగా తిరుపతిని, ఉపాధ్యక్షుడిగా బ్యాగ్యారి వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైన ఎం.చంద్రకాంత్ మాట్లాడుతూ.. పది సంవత్సరాలు ఎస్ఎఫ్ఐలో పనిచేసి కొన్ని అనివార్య కారణాలవల్ల ఎస్ఎఫ్ఐకి రాజీనామా చేసి. యూఎస్ఎఫ్ఐలో చేరినట్లు చంద్రకాంత్ ప్రకటనలో పేర్కొన్నారు.. యుఎస్ఎఫ్ఐ లోకి సాగతించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద ఎంతో నమ్మకంతో రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగిందని, ఆ నమ్మకంతో పూర్తి స్థాయిలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తానని. కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తామని..! విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ప్రకటనలో తెలిపారు.

# వర్షాకాలం రోగాలతో జర జాగ్రత్త.. ఈ 5 ఆహార శుభ్రత చిట్కాలు పాటిస్తే ఎంతో మేలు!

## జాగ్రత్తగా లేకుంటే వర్షాకాలంలో పలు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం

## కూరగాయల నుంచి వంటగది వరకు అన్ని శుభ్రంగా ఉండాలంటున్న వైద్య నిపుణులు

## తాగునీరు, ఆహార నిల్వపై శ్రద్ధ పెట్టాలని సూచనలు

హైదరాబాద్ పెన్ పవర్:వర్షాకాలంలో వాతావరణం చల్లగా, హాయిగా అనిపిస్తుంటుంది. అనువైన వాతావరణంతో శరీరం చల్లబడి తాజా తాజాగా అనిపిస్తుంటుంది. కానీ ఇలాంటి పరిస్థితులే అనారోగ్య సమస్యలకు దారితీస్తాయి. ముఖ్యంగా ఆహారం, నీటి ద్వారా వ్యాధులు సంక్రమిస్తుంటాయి. ఫుడ్ పాయిజనింగ్, కలరా, టైఫాయిడ్, డయేరియా వంటి వానాకాలం సంబంధిత రోగాలు వస్తుంటాయి. అందుకే ఈ సీజన్‌లో ఆహార భద్రతను పాటించడం చాలా ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునే కొన్ని ముఖ్యమైన చిట్కాలు సూచిస్తున్నారు.



**1. కూరగాయలను శుభ్రంగా కడగాలి**

వర్షాకాలంలో సాధారణంగా కూరగాయలు, పండ్లపై ఉండే తేమ ఉంటుంది. ఈ కారణంగా బ్యాక్టీరియా పెరుగుదల, పరాన్నజీవులకు సంతానోత్పత్తి కేంద్రాలుగా పండ్లు కూరగాయలు మారే అవకాశం ఉంటుంది. అందుకే వీటిని శుభ్రంగా కడగాలి. వెజిటబుల్ బ్రష్‌ను ఉపయోగించి కూరగాయలు, పండ్లను రుద్ది రుద్ది కడగడం చాలా మంచిది. ఇక ఆకు కూరలను ఉప్పు నీటిలో లేదా వెనిగర్ ద్రావణంలో కొన్ని నిమిషాల పాటు నానబెట్టి శుభ్రం చేసుకోవడం శ్రేయస్కరం.

**2. ఆహారాన్ని చక్కగా ఉడకనివ్వాలి**

వానాకాలంలో ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రత వండడం చాలా ముఖ్యం. తద్వారా హానికరమైన బ్యాక్టీరియా, వ్యాధికారక క్రిములు నశించిపోతాయి. మాంసం, సముద్రపు ఆహార ఉత్పత్తులను కనీసం 75 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద వండాలి. ఇందుకోసం ఫుడ్ థర్మామీటర్‌ని ఉపయోగించడం ఉత్తమం. అలాగే సరిగ్గా ఉడకని గుడ్లను తినడం ప్రమాదకరం. ఇక మిగిలిపోయిన ఆహార పదార్థాలను తినకపోవడం మంచిది. ఒకవేళ తినాలనుకుంటే కచ్చితంగా వేడి చేసిన తర్వాత మాత్రమే తినాలి.

**3. శుభ్రమైన నీటినే తాగాలి**

వర్షాకాలంలో కలుషిత నీటికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. అయితే కలుషిత నీటిని తాగితే మన శరీరం వ్యాధులకు నిలయం అవుతుంది. అందుకే సురక్షితమైన నీటిని మాత్రమే తాగుతున్నారా లేదా అనేది నిర్ధారించుకోవాలి. వేడి చేసి చల్లార్చిన, ఫిల్టర్ చేసిన, బాటిల్ వాటర్ మాత్రమే తాగాలి. నమ్మకం లేని వీధి వ్యాపారాల వద్ద నీటిని తాగకపోవడం చాలా చాలా మంచిది. ఇంటి దగ్గరే మంచి నీరు అని నిర్ధారించుకున్నాకే తాగడం బెటర్.

**4. ఆహారం నిల్వ విషయంలో జాగ్రత్త**

వానాకాలంలో ఆహారం కలుషితం కాకుండా నివారించాలంటే సరైన రీతిలో నిల్వ చేయడం అనివార్యం.

పాల ఉత్పత్తులు, మాంసాహారాలు వంటి త్వరగా పాడైపోయే ఆహారాలను 4 డిగ్రీల సెంటీగ్రేడ్ లేదా అంతకంటే తక్కువ ఉష్ణోగ్రత వద్ద భద్రపరచుకోవడం ఉత్తమం. ఆహారాన్ని నిల్వచేసుకునే చోట తేమ ఉండకుండా చూసుకోవాలి. అంతేకాదు ఆహారంలోకి గాలి వెళ్లే అవకాశం లేని పాత్రలను ఎంచుకోవాలి. ముడి, వండిన ఆహార పదార్థాలను వేరు చేసుకోవడం ఇంకా ముఖ్యం.

**5. కిచెన్ ఎంత శుభ్రంగా ఉంటే అంత మంచిది**

సూక్ష్మక్రిములు, బ్యాక్టీరియా వ్యాప్తిని నిరోధించడంలో వంటగది పరిశుభ్రత చాలా ముఖ్యమైంది. కిచెన్‌లో అపరిశుభ్రతకు ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదు. వంట పాత్రలు, కూరగాయలు కట్ చేసే బోర్డులు అన్నింటినీ వేడి నీరు, సబ్బు లేదా క్రిమిసంహారక ద్రావణాలతో శుభ్రం చేసుకోవాలి. ఇక ఆహారం తినడానికి, వంట పాత్రలను ముట్టుకోవడానికి ముందు చేతలను పరిశుభ్రంగా కడుక్కోవాలి.

# తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

## ఉత్తర, ఈశాన్య ప్రాంతాల్లో వర్షాలు కురవవచ్చునని వెల్లడి

## షియర్ జోన్ ప్రభావంతో వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ

## నేటి సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్ పెన్ పవర్:రానున్న ఐదు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ ప్రాంతాల్లో వర్షాలు కురవచ్చునని తెలిపింది. ఆగ్నేయ, పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనంతో పాటు షియర్ జోన్ ఏర్పడిందని... ఈ ప్రభావంతో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

నేడు కరీంనగర్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, జనగాం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్,



కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ జిల్లాల్లో ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# ఎమ్మెల్యే సబిత హక్కులను కాలరాశారు: స్పీకర్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

**మహేశ్వరంలో బోనాల చెక్కుల పంపిణీని కాంగ్రెస్ నేతతో పంపిణీ చేయించారని ఆరోపణ**

**ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పటికీ వారు పంపిణీ చేయడమేమిటని సబిత ప్రశ్న**

**ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యేల హక్కులను కాలరాస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం**

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాదని కాంగ్రెస్ నేతలకు పథకాల పంపిణీ బాధ్యతలను అప్పగిస్తున్నారని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే ఎమ్మెల్యేల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందన్నారు.



### ఏం జరిగింది?

మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కేపురం డివిజన్ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ చెక్కుల పంపిణీ సందర్భంగా రసాభాస జరిగింది. ఇక్కడ ప్రోటోకాల్ ఉల్లంఘించి కాంగ్రెస్ నాయకులతో చెక్కులు పంపిణి చేయించారని బీఆర్ఎస్ ఆరోపించింది. ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పటికీ కాంగ్రెస్ నాయకుడు చెక్కులను పంపిణీ చేయడంపై సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె నిరసన తెలిపారు.

ప్రభుత్వం నుండి చేపట్టే ఏ కార్యక్రమమైనా పార్టీ పరంగా చేస్తామని, ఓడిపోయిన వ్యక్తుల చేతనే కార్యక్రమాలను నిర్వహింపచేస్తామని ఒక చట్టం తీసుకువస్తే తమకేమీ ఇబ్బంది లేదని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. గెలిచిన వ్యక్తులు అంటే గౌరవం లేకుండా రాజకీయ ఏజెండాగానే పాలన నడిపిస్తున్నారని ముఖ్యమంత్రిపై ఆరోపించారు. రాష్ట్రంలో అత్యాచారాలు, దోపిడీలు చేస్తుంటే ఈ ప్రభుత్వం కళ్లు మూసుకొని పాలన కొనసాగిస్తోందన్నారు. నిరుద్యోగులంతా రోడ్డు పైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి కనపడటం లేదా? అని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులను గౌరవించే సంస్కృతిని ఈ ప్రభుత్వం మరిచిపోతోందని, స్పీకర్ ఈ వ్యవస్థను గాడిలో పెట్టాలని కోరారు.

### ప్రజాపాలనలో సీనియర్ మహిళా నాయకురాలికి దక్కే గౌరవం ఇదేనా?

ప్రజాపాలనలో సీనియర్ మహిళా నాయకురాలికి దక్కే గౌరవం ఇదేనా? అని బీఆర్ఎస్ ట్వీట్ చేసింది. మహేశ్వరం నియోజకవర్గంలో మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ చెక్కుల పంపిణీ సందర్భంగా ప్రోటోకాల్ ఉల్లంఘించారని ఆరోపించింది.

# పంట రుణమాఫీపై మార్గదర్శకాలు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం... వీరికి వర్తించదు!

**ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వెల్లడి**

**2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13వ వరకు తీసుకున్న రుణాలపై మాఫీ**

**రైతు కుటుంబం గుర్తింపుకు రేషన్ కార్డు ప్రామాణికమని వెల్లడి**



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ప్రభుత్వం పంట రుణమాఫీ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వెల్లడించింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13వ తేదీ వరకు తీసుకున్న పంట రుణాలపై ఇది వర్తిస్తుందని వెల్లడించింది. రైతు కుటుంబం గుర్తింపుకు రేషన్ కార్డు ప్రామాణికమని వెల్లడించింది. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ నగదు నేరుగా లబ్ధిదారుల రుణఖాతాల్లోనే జమ కానుంది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్మును విడుదల చేస్తారు. ఎస్‌హెచ్‌జీ, జేఎల్జీ, ఆర్‌ఎంజీ, ఎల్ఈసీఎస్ రుణాలకు, రీషెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు. రుణమాఫీపై రైతుల సందేహాలను తీర్చడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. రైతు సమస్యలు ఉంటే 30 రోజుల్లో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలకు వెబ్ పోర్టల్ చూడవచ్చు... లేదా మండల సహాయ కేంద్రాలను సంప్రదించాలి. అంతకుముందు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... అగస్ట్‌లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక రైతుబంధు లేదా రైతు భరోసాకు సంబంధించి ఏడు వేల కోట్లకు పైగా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు.

# ఒమర్ అబ్దుల్లా భార్యకు సుప్రీంకోర్టు నోటీసులు

### విడాకులు ఇప్పించాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఒమర్ పిటిషన్

### నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలంటూ ఒమర్ భార్యకు నోటీసులు

### ఒమర్ తరపున వాదనలు వినిపించిన కపిల్ సిబాల్



**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా భార్య పాయల్ అబ్దుల్లాకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తన భార్యతో విడాకులు కోరుతూ సుప్రీంకోర్టులో ఒమర్ అబ్దుల్లా పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను విచారించిన జస్టిస్ సుధాన్షు ధూలియా, జస్టిస్ అసనుద్దీన్ లతో కూడిన ధర్మాసనం పాయల్ కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేసింది. దపాయల్ తన పట్ల క్రూరంగా వ్యవహరిస్తోందని... ఆమెతో తనకు విడాకులు ఇప్పించాలని 2016లో ఫ్యామిలీ కోర్టులో ఒమర్ పిటిషన్ వేశారు. అయితే, ఆయన విన్నపాన్ని ఫ్యామిలీ కోర్టు తిరస్కరించింది. దీంతో, ఆయన హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూడా ఫ్యామిలీ కోర్టు నిర్ణయాన్ని 2023లో సమర్థించింది. ఈ క్రమంలో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఒమర్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపిస్తూ... వీరిద్దరూ 15 ఏళ్లుగా విడివిడిగానే ఉంటున్నారని... వారి దాంపత్య బంధం దాదాపు ముగిసినట్టేనని చెప్పారు. వీరికి విడాకులు మంజూరు చేయాలని కోరారు.


# ఒమర్ అబ్దుల్లా భార్యకు సుప్రీంకోర్టు నోటీసులు

### విడాకులు ఇప్పించాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఒమర్ పిటిషన్

### నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలంటూ ఒమర్ భార్యకు నోటీసులు

### ఒమర్ తరపున వాదనలు వినిపించిన కపిల్ సిబాల్




**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా భార్య పాయల్ అబ్దుల్లాకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తన భార్యతో విడాకులు కోరుతూ సుప్రీంకోర్టులో ఒమర్ అబ్దుల్లా పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను విచారించిన జస్టిస్ సుధాన్షు ధూలియా, జస్టిస్ అసనుద్దీన్ లతో కూడిన ధర్మాసనం పాయల్ కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేసింది. పాయల్ తన పట్ల క్రూరంగా వ్యవహరిస్తోందని... ఆమెతో తనకు విడాకులు ఇప్పించాలని 2016లో ఫ్యామిలీ కోర్టులో ఒమర్ పిటిషన్ వేశారు. అయితే, ఆయన విన్నపాన్ని ఫ్యామిలీ కోర్టు తిరస్కరించింది. దీంతో, ఆయన హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూడా ఫ్యామిలీ కోర్టు నిర్ణయాన్ని 2023లో సమర్థించింది. ఈ క్రమంలో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఒమర్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపిస్తూ... వీరిద్దరూ 15 ఏళ్లుగా విడివిడిగానే ఉంటున్నారని... వారి దాంపత్య బంధం దాదాపు ముగిసినట్టేనని చెప్పారు. వీరికి విడాకులు మంజూరు చేయాలని కోరారు.

# మానవత్వం ఉన్న నాయకుడెవరూ వికృత చేష్టలకు పాల్పడడు: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

### 'కాటమయ్య రక్షణ కవచం' కిట్ల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి

### గౌడన్నల పట్ల సీఎం దుర్మార్గంగా ప్రవర్తించారని విమర్శ

### మ్యాటర్ వీక్ ఉన్నప్పుడే ప్రచారం పీక్‌లో ఉంటుందని ఎద్దేవా



**హైదరాబాద్ పెన్ పవర్:** మానవత్వం ఉన్న నాయకుడెవరూ వికృత చేష్టలకు పాల్పడడని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడలో 'కాటమయ్య రక్షణ కవచం' కిట్ల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌడన్నల పట్ల ఆయన దుర్మార్గంగా ప్రవర్తించారని కేటీఆర్ మండిపడ్డారు. గంటల తరబడి గౌడన్నలను చెట్ల మీద ఉంచడం సరికాదన్నారు. 'మానవత్వం ఉన్న నాయకుడెవరూ ఇటువంటి వికృత చేష్టలకు పాల్పడడ'ని నిప్పులు చెరిగారు . గౌడన్నలను ఆ చెట్ల మీద అంతంతసేపు నిలబెట్టి, వారి వృత్తి మీద చౌకబారు జోకులు వేస్తూ, దాన్ని ప్రచారానికి వాడుకోవడం అమానవీయం, దుర్మార్గమన్నారు. మ్యాటర్ వీక్ ఉన్నప్పుడే.. ప్రచారం పీక్‌లో ఉంటుందని ఎద్దేవా చేశారు. మీ మతిలేని చర్యలు తెలంగాణ ప్రజలకు అర్థమవుతున్నాయని పేర్కొన్నారు.

# డెంగీ ఫీవర్..మెదడు, నరాలపై ప్రభావం..డాక్టర్లు ఏమన్నారంటే..

హైదరాబాద్ పెన్ పవర్:డెంగ్యూ ఫీవర్ ..ఇది దోమల ద్వారా సంక్రమించే వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. ముఖ్యంగా అడిస్ ఈజిప్టీ ఆడ దోమలు కుట్టడం ద్వారా డెంగ్యూ జ్వరం వస్తుంది. ఈ ఆడ దోమల మనుషులను కుట్టడం ద్వారా తమకు కావాల్సిన ప్రోటీన్లు సంపాదించుకుంటాయి. ఈ క్రమంలో వైరస్ లను వ్యాప్తి చేస్తాయి. ఈ దోమలు సూర్యాస్తమయం తర్వాత , సూర్యాస్తమయానికి ముందు అంటే చీకటిపడే ముందు ఎక్కువగా మనుషులపై దాడి చేస్తాయి. రాత్రి వేళల్లో కూడా ఈ మనుషులను కుడుతాయి. ఇవి సాధారణంగా చెట్టు రంధ్రాల్లోనూ, ప్లవర్ ప్లాజాల్లోనూ, ఆర్గేల్లోనూ, నిల్వ ఉంచిన వాటర్ ట్యాంకులు, టైర్లు, కంటైనర్లలో నివాసంఉంటాయి. అక్కడేవాటి గుడ్లను పెంచి పోషిస్తాయి. కాబట్టి మనం అటువంటి ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలి. ఇదంతా పక్కన పెడితే ..డెంగీ ఫీవర్ వస్తే.. మన శరీరంలోని ఏయే భాగాలపై ఎటు వంటి ప్రభావం చూపుతాయో ఈ ఆర్టికల్ లో తెలుసుకుందాం.





డెంగ్యూ ఫీవర్, చికున్ గున్యా, ఎల్లో ఫీవర్, జికా వైరస్ ల వ్యాప్తికి ప్రధాన కారణం ఈ అడిస్ ఈజిప్టీ ఆడ దోమ. దీని జీవితకాలం కేవలం మూడు వారాలు మాత్రమే .. ఈ కాలంలో అది గుడ్లు పెట్టి, పొదిగి పిల్లలను చేస్తుంది. ఆ క్రమంలో దానికి కావాల్సిన ప్రోటీన్లను మనుషులను కుట్టడం ద్వారా సంపాదించుకుంటుంది. ఎప్పుడైతే మనుషులను ఈ ఆడిస్ దోమ కుడుతుందో పలు రకాల వైరస్ ల వ్యాప్తికి దోహదం చేస్తాయి.

పొట్ట భాగంలో నొప్పి, స్వల్పంగా జ్వరం ప్రారంభమై తీవ్రతరం కావడం, చర్మంపై ఎర్రటి దద్దుర్లు, తలనొప్పి, వాంతులు, హైఫీవర్, ముక్కు కారటం, అలసట, ఉబ్బిన గ్రంథులువంటి లక్షణాలు ఉంటే డెంగ్యూ లక్షణాలే.. వెంటనే డాక్టర్లను సంప్రదించాలి.

డెంగ్యూ ఫీవర్ మెదడు, నరాలపై ప్రభావం చూపుతుందా?

డెంగ్యూ ఫీవర్ వచ్చినప్పుడు వెంటనే డాక్టర్లను సంప్రదించి తగిన ట్రీట్ మెంట్ తీసుకోవాలి. లేదంటే.. మెదడు, నరాలపై తీవ్ర మైన ప్రభావం చూపుతుందని డాక్టర్లు అంటున్నారు. డెంగ్యూ వైరస్ ఎప్పుడైతే మన శరీరంలోకి ఎంటర్ అవుతుందో.. అది ముఖ్యంగా రక్తప్రవాహం ద్వారా శరీరం అంతటా వ్యాప్తిస్తుంది. ఈ వైరస్ కణాల ఇమ్యూనిటీ సిస్టమ్ పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా శోషరస కణుపులపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. అపుడు రోగ నిరోధక శక్తి సైటోకిన్స్ అనే ప్రోటీన్లను విడుదల చేస్తుంది. ఇవి డెంగ్యూ వైరస్ తో పోరాడుతాయి. రోగనిరోధక శక్తి నుంచి ఆకస్మిక స్పందన .. మంట, వాపు, చికాకు వంటి లక్షణాలను చూపుతుంది. అంతే కాదు ఇది మెదడులోని వివిధ కణాజాలాన్ని నాశనం చేస్తుంది.

హానికరమైన వైరస్ లు ప్రవేశించడంతో మెదడులోని ఒక రకమైన రక్షిత పొరను దెబ్బతీస్తుంది. ఈ వైరస్ న్యూరాన్ లు (మెదడు కణాలు) గణనీయంగా ప్రభావితం చేస్తుంది. నేరుగా మెదడు పనితీరులో తీవ్ర నష్టం, ఆటంకం కలిగిస్తుంది. డెంగ్యూ వల్ల మెదడువాపు (మెదడులో వాపు), మెనింజైటిస్ (మెదడు, వెన్నుపాము వాపు), మైలిటిస్ (వెన్నుపాములో వాపు) వంటి ప్రాణాంతక సమస్యలకు దారి తీస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. కాబట్టి.. డెంగ్యూ జ్వరం రాకుండా ముంద స్తు జాగ్రత్తలు తీసుకోవాలి. దోమలు నిల్వ ఉండకుండా మీ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి.. ఏవైనా పాత టైర్లు, వాటర్ ట్యాంకులు ఉంటే వెంటనే తొలగించుకోవాలి. వర్షాకాలం సీజన్ లో జాగ్రత్తలు పాటించడం ద్వారా డెంగ్యూ వైరస్ బారిన పడకుండా ఉండొచ్చం టు న్నారు డాక్టర్లు. సో బీ కేర్ ఫుల్.

# కిచెన్ తెలంగాణ: ఉల్లితో మూడు రకాల వెరైటీలు

హైదరాబాద్ పెన్ పవర్:ఉల్లి చేసే మేలు... తల్లి కూడా చేయదు' అంటారు. అవును మరి... అందుకే ఆరోగ్యాన్ని కాపాడే ఉల్లి వేయకుండా కూరవండరు ఎక్కువమంది. అయితే ఏదో ఒక కూరలో వేయడం కాకుండా ఉల్లిగడ్డతోనే రుచికరమైన వంటలు చేసుకోవచ్చు. ఒక్కోసారి ఇంట్లో కూరగాయలు నిండుకుంటాయి. అలాంటప్పుడు కూడా... ఈ వంటలు వండుకోవచ్చు. మరింకెందుకు ఆలస్యం... వెంటనే ట్రై చేయండి.





**ఉల్లితో మసాలా కూర తయారీకి కావాల్సినవి**

ఉల్లిగడ్డ తరుగు: రెండు కప్పులు
అల్లం తరుగు: అర టీ స్పూన్
వెల్లుల్లి తరుగు: అర టీ స్పూన్
కరివేపాకు: మూడు రెమ్మలు
పసుపు: అర టీస్పూన్
ధనియాల పొడి: ఒక టేబుల్ స్పూన్
ఉప్పు: తగినంత
కారం: రుచికి తగినంత
నిమ్మరసం: ఒక టీస్పూన్
టొమాటో తరుగు: అర కప్పు
గరం మసాలా: పావు టేబుల్ స్పూన్
నూనె: సరిపడా

**తయారు చేయు విధానం:** స్టవ్ పై పాన్? పెట్టి నూనె వేడి చేయాలి. ఉల్లిగడ్డ తరుగు, కరివేపాకు, కొద్దిగా ఉప్పు వేసి వేగించాలి. తర్వాత అల్లం, వెల్లుల్లి తరుగు, పసుపు వేసి కలపాలి. రెండు నిమిషాల తర్వాత ధనియాల పొడి, కారం వేసి మగ్గనివ్వాలి. ఆపైన నిమ్మరసం, గరం మసాలా, టొమాటో తరుగు వేసి మూత పెట్టాలి. మిశ్రమం దగ్గరికయ్యాక కొత్తిమీర తరుగు వేసి దింపేయాలి. ఉల్లిగడ్డ మసాలా కూరను అన్నం లేదా చపాతీల్లో తింటే టేస్ట్ అదిరిపోతుంది.

**ఉల్లి పచ్చడి తయారీకి కావలసినవి**

ఉల్లిగడ్డ తరుగు: రెండు కప్పులు
ఎండుమిర్చి: పదకొండు
చింతపండు గుజ్జు: అర కప్పు
ఉప్పు: తగినంత
నూనె: సరిపడా
వెల్లుల్లి రెబ్బలు: ఐదు
జీలకర్ర: పావు టీ స్పూన్
ఆవాలు: పావు టీస్పూన్
కరివేపాకు: ఒక రెమ్మ
ఇంగువ: చిటికెడు

**తయారు చేయు విధానం:** స్టవ్ పై పాన్? పెట్టి నూనె వేడి చేయాలి. అందులో తొమ్మిది ఎండుమిరపకాయలు, ఉల్లిగడ్డ తరుగు, కొద్దిగా ఉప్పు వేసి బాగా వేగించాలి. తర్వాత చింతపండు గుజ్జు వేసి కలపాలి. మిశ్రమం బాగా మగ్గాక... స్టవ్ మీద నుంచి పాన్ దించాలి. మిశ్రమం చల్లార్చి మిక్సీ లేదా రోట్లో రుబ్బాలి. మళ్లీ స్టవ్ పై పాన్? పెట్టి నూనె వేడి చేయాలి. దాంట్లో దంచిన వెల్లుల్లి రెబ్బలు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, కరివేపాకు, రెండు ఎండుమిర్చి వేయాలి. నిమిషం తర్వాత ఆ పోపును ముందుగా రుబ్బుకున్న ఉల్లిగడ్డ మిశ్రమంలో వేయాలి. అంతే, ఘుమఘుమలాడే ఉల్లిగడ్డ పచ్చడి రెడీ. వేడివేడి అన్నంలో ఈ పచ్చడి కలుపుకుని తింటే... ఆహా ఏమి రుచి అనాల్సిందే.

**ఉల్లి పులుసు తయారీకి కావాల్సినవి**

చిన్న ఉల్లిగడ్డలు (మార్కెట్లో దొరుకుతాయి): పన్నెండు
నూనె: సరిపడా
పచ్చిమిర్చి తరుగు: ఒక టీ స్పూన్
కొత్తిమీర తరుగు: పావు కప్పు
చింతపండు గుజ్జు: రెండు టేబుల్ స్పూన్లు
కారం: ఒక టీ స్పూన్
బెల్లం తురుము (కావాలనుకుంటే): రెండు టీ స్పూన్లు
శెనగపిండి: రెండు టీ స్పూన్లు
ఉప్పు: తగినంత
ఆవాలు: అర టీ స్పూన్
జీలకర్ర: అర టీ స్పూన్
మెంతులు: అర టీ స్పూన్
కరివేపాకు: రెండు రెమ్మలు

**తయారు చేయు విధానం..**ఉల్లిగడ్డల మీదున్న పైపొట్టు తీసి రెండువైపులా చివర్లు కట్ చేయాలి. స్టవ్ పై పాన్? పెట్టి నూనె వేడి చేయాలి. ఆవాలు, జీలకర్ర, మెంతులు, కరివేపాకు వేయాలి. తర్వాత ఉల్లిగడ్డలు, పచ్చిమిర్చి తరుగు, కారం వేసి వేగించాలి. చింతపండు గుజ్జు, సరిపడా నీళ్లు, ఉప్పు, బెల్లం తురుము వేసి కలపాలి. ఉల్లిగడ్డలు ఉడికాక శెనగపిండి వేసి కలపాలి. రెండు నిమిషాలు పులుసు మసిలాక దింపేయాలి. చిన్న ఉల్లిగడ్డలకు బదులు పెద్దసైజు ఉల్లిగడ్డ ముక్కలతోనూ పులుసు చేసుకోవచ్చు. అన్నం లేదా జొన్న గట్కలో ఈ పులుసు తింటే బాగుంటుంది.